# చెప్పనరుదాయగదె చెలిసింగారము

చెప్పనరుదాయగదె చెలిసింగారము నేడు వొప్పగుమరుబండార మొనగూర్చినట్లు ||పల్లవి||

తొడిబడ నేమంతులు దురిమె గొప్పన జెలి కడుజీకటీ వెన్నెలా గలసినట్లు

గుడిగొన నోసల గుంకుమతిలకముపెట్టె యెడయక సూర్యచంద్రు లేకతమాడినట్లు ||చెప్ప||

నెమ్మది జన్నులమీద నీలహారముల్ వేసె తుమ్మిదలు జక్కవలు దొరలినట్లు

వుమ్మడి నడుమ బైడివొడ్డాణము గట్టుకొనె నెమ్మది మెరుపు మిన్ను నేస్తము సేసినట్లు ||చెప్ప||

అంచితపుజేకట్లు హస్తముల ధరియించె యెంచ జిగిళ్ళుదామర లెనసినట్లు

పొంచి శ్రీవేంకటేశుతో బొసగె సమరతుల నంచల బొమ్మపెండ్లి యమరినయట్టు ||చెప్ప||

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla